కేసీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 7 లో



ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 6 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 18



# ఖాళీ అవుతున్న కర్ణాలకుంట

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం రూరల్, ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్: చెల్పూర్ శివారులోని కర్నాలకుంట ఖాళీ అవుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అక్రమంగా మట్టి తరలిస్తుండడంతో శిఖం భూమిలో భారీగా గుంతలు

మిగతా 2లో..



- విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు ... నిబంధనలకు పాతర
- ప్రైవేటు వ్యక్తులకు అధిక ధరలకు మట్టి విక్రయం
- చెరువు శిఖంలో కల్టివేషన్
- సింగరేణి హద్దులు ఏర్పాటు చేసిన బేఫికర్
- ఐబీ అధికారుల మాట భే ఖాతర్
- మట్టి తరలించిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో ఐబి అధికారుల ఫిర్యాదు
- చెరువు శిఖంలో హద్దులు ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు

## మేడారంలో ఘనంగా
# శుద్ధి పండుగ

- 12 నుంచి 15 వరకు మినీ జాతర
- భారీగా తరలివస్తున్న భక్తులు
- గుట్టగడ్డితో ఆలయాల ముస్తాబు
- అందమైన ముగ్గులతో ధూప దీప నైవేద్యంతో తల్లులకు పూజలు ప్రారంభం

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల మినీ జాతరకు వడివడిగా అడుగులు పడ్డాయి. మేడారంలో బుధవారం ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా తల్లుల శుద్ధి పండుగను బుధవారం ఆదివాసి వడ్డేలు (పూజారులు) నిర్వహించారు. మేడారంలోని సమ్మక్క గుడిలో, కన్నెపల్లిలోని సార్లమ్మ గుడిలో సమ్మక్క పూర్వపు

మిగతా 2లో..



## వైద్యం వికటించి విద్యార్థి మృతి

- తొర్రూర్ లో బాలాజీ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ నిర్వాహకం
- బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని హాస్పిటల్ ముందు బంధుమిత్రులు ప్రజాసంఘాల ఆందోళన



2 లో



## రాష్ట్రానికి బడ్జెట్ పై అవగాహన లేకపోవడం సిగ్గుచేటు

- దేశ స్థితిగతిని మార్చే దిశగా మోడీ బడ్జెట్
- వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు
- బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

3 లో

## ప్రాణం తీసిన.. ఈత సరదా..?

చలి వాగులో పడి విద్యార్థి మృతి



2 లో

## లారీ ఢీకొని వ్యక్తి మృతి






# వైద్యం వికటించి విద్యార్థి మృతి

తొర్రూరు ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ (సూర్య) : వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన ఘటన తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న బాలాజీ నర్సింగ్ హోమ్ ప్రైవేట్ హాస్పిటల్ లో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ పరిధిలోని బాలాజీ నర్సింగ్ హోం (సరస్వతి )హాస్పిటల్ లో బుధవారం మధ్యాహ్న కంటాయపాలెం గ్రామా నికి చెందిన దాసరోజు నాగరాణి, వేణుగోపాల్ కుమారుడైన సిద్ధార్థ కంట యపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతు న్నాడు.గత రెండు మూడు రోజుల క్రితం నుండి జలుబు,జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం తొర్రూరు లోని బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి) హాస్పిటల్ కి తీసుకొని వచ్చారు. డాక్టర్ పరిశీలించి రక్తపరీక్ష,మూత్ర పరీక్షలు చేయించి పరీక్ష నమూనాలను పరిశీలించి ఇంజక్షన్ ఇవ్వడంతో బాలుడు మధ్యాహ్నం సమయంలో మృతి చెందాడు. ఇంజక్షన్ వేయకముందు బాలుడు వారి బంధువులతో మాట్లాడడం జరిగిందని ఇంజక్షన్ వేయగానే బాలుడు ఊపిరాడక అపస్మారకస్థితిలోకి వెళ్లి మృతి చెందినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సంఘటనను చూసిన స్థానికులు తొర్రూరు పట్టణ కేంద్రంలో హరాతలేని డాక్టర్లు వైద్యం చేస్తూ సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తూ ధనార్జన ధ్యేయంగా పని చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు, జిల్లా వైద్య అధికారులు చూచి చూడనట్టు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్ పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న, వాటి నియంత్రణకు జిల్లా ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, మూలంగా, చేతివాటాలే దీనికి కారణమని స్థానికులు చర్చించుకున్నారు. బాలుడు మృతి చెందడంతో వారి బంధువుల హర్తనాదాలు వినిపించడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు అనేకమంది హాస్పిటల్ లోపలికి వచ్చి చూడగానే బాలుడు శవమై కనిపిం చడంతో సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కి అందించారు. సమాచారాన్ని అందుకున్న ఎస్ఐ,సీఐలు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. . ఈ ఘటనపై, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మేడారంలో ఘనంగా శుద్ధి పండుగ

మొదటి పేజీ తరువాయి..

బయ్యాక్క పేటలోని సమ్మక్క గుడిలో పూజారులు, వడ్డెలు బుధవారం వేకుమా జామున లేచి తలంటూ స్నానం చేసి గుడిలో ఉన్న పూజా సామాగ్రిని పూజారుల కుటుంబాలు శుద్ధి చేశారు. అమ్మవారి శక్తి పీఠం గుడిలో మహిళా ఆడపడుచులు అలికి ముగ్గులు వేసిఅమ్మవారికి దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అలాగే కన్నెపల్లిలో సార్లమ్మ పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో శుద్ధి పండుగను ఘనంగా నిర్వహించారు. వచ్చే బుధవారం నుంచి మినీ జాతరకు సమయత్వం అవుతున్నారు. నేటి నుంచి జాతర ప్రారంభమైనట్లు భావించారు. బుధవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. గద్దెల ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. అలాగే బయ్యాక్క పేటలోని పూర్వపు సమ్మక్క గుడిని చంద వంశీయులు, తలపతులు, వడ్డెలు గుడి పైన కొత్త గడ్డి సేకరించి కప్పి అలంకరించి ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్ధబోయిన జగ్గారావు, కాక సారయ్య, గోపాల్, రఘుపతి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.







# ప్రాణం తీసిన.. ఈత సరదా..?

## చలి వాగులో పడి విద్యార్థి మృతి

మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్( సూర్య): సరదా కోసం ఈతకు వెళ్లి చలివాగులో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన మొగుళ్లపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మొగు ళ్ల పల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్లో ఉంటూ స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న టేకుమ ట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన పురాణం సంతోష్ అనే విద్యార్థి(14 ) బుధవారం మొగుళ్ళపల్లి -నవాబు పేట గ్రామాల మధ్య ఉన్న చలివాగు కు ఈత కోసం వెళ్ళాడు. ఈ క్రమంలో వాగు లోతట్టుగా ఉండడంతో ఊపిరాడక మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే సంతోష్ మృతి చెందాడని కోరుతూ ఎస్సీ హాస్టల్ ముందు విద్యార్థి బంధువులు నిరసన తెలిపారు. సంఘటన స్థలానికి చిట్యాల సిఐ మల్లేష్, మొగుళ్ల పల్లి ఎస్సై బి అశోక్ చేరుకొని విద్యార్థి బంధువులతో మాట్లాడి కేసు నమోదు చేసి శవ పంచనామా కోసం చిట్యాల ప్రభుత్వ తరలించారు.

**పంగిడిపల్లిలో విషాదం...** జలగండం లో నాడు తండ్రి నేడు కొడుకు చలి వాగులో పడి పురాణం సంతోషం మృతి చెందడంతో టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఏడాది క్రితం సంతోష్ తండ్రి కొడుకును కాపాడబోయి మృత్యువాత పడగా, నేడు ఈత కోసం వెళ్లి సంతోష్ మృతి చెందడంతో జలగండం ఆ కుటుంబాన్ని వీడలేదంటూ గ్రామ ప్రజలు కన్నీటి పర్వతమయ్యారు.





# ఖాళీ అవుతున్న కర్ణాలకుంట

మొదటి పేజీ తరువాయి..

ఏర్పడుతున్నాయి. పరిసర గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు రాత్రివేళ కర్నాలకుంట పరిసరాల్లో యథేచ్ఛగా అక్రమ మట్టిరవాణా కొనసాగుతున్నా సంబంధిత శాఖల అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులు మట్టిరవాణాపై నిఘా పెట్టకపోవడంతో ఇదే అదునుగా మట్టిని రవాణా చేస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అధికారుల అండదండలతోనే అక్రమ మట్టి రవాణా కొనసాగుతుందని పరిసర గ్రామాల ప్రజలు, ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పై స్థానిక ప్రజలు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. మట్టివ్యాపారం లాభసాటిగా ఉండడంతో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారనే ఆరోప ణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. పగలు, రాత్రులు తేడా లేకుండా వందల సంఖ్యలో అక్రమ మట్టి ట్రాక్టర్ల ద్వారా ప్రైవేటు,రియల్ ఎస్టేట్ భూములకు అక్రమ రవాణా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కర్నాలకుంట శిఖం



భూమిలో కొందరు వ్యక్తులు కల్టివేషన్ చేస్తున్నట్లు వినికిడి, కల్టివేషన్ అనంతరం అధికారుల స్పందించకపోతే ఆ భూమిని తమ ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.ఇప్పటికే సింగరేణి సంస్థ కర్నాలకుంట శిఖం వరకు హద్దులు ఏర్పాటు చేసినప్పటికీ కొందరు వ్యక్తులు



ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ మట్టిని తరలించడంతోపాటు కల్టివేషన్ చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా గత రెండు రోజులుగా మట్టి తవ్వకాలను ఐబి అధికారులు అడ్డుకోవడంతో మట్టి మాఫియా వారిపై తిరగబడినట్లు తెలుస్తోంది దీంతో సంబంధిత ఐబి శాఖ అధికారులు గణపురం పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు సమాచారం. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి కుంట శిఖం సరిహద్దులు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



గీసుగొండ ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో వీరాటి బుచ్చిరెడ్డి అనే నిరుపేద వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. మృతుని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ,ఎన్నారై సైంటిస్ట్ డా. పసునూటి కళ్యాణ్ మానవత్వంతో స్పందించి చెరొక 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపగా,స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, 10వేల రూపాయలు మృతుని భార్య, కూతుళ్లకు అందజేశారు.ఈకార్యక్రమంలో ముల్క సత్యనారాయణ,చాడ శ్రీనివాస్ రెడ్డి, వీరగొని అనిల్ ,యాదగిరి కుమారస్వామి, వీరాటి మాధవరెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి మరియు చాపర్తి రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్: ఫిబ్రవరి 5:మేజర్ న్యూస్ (సూర్య) : మద్యం సేవించి వాహనాన్ని నడిపిన పామునూరి అనిల్,వల్లెపు రవి, పులిశెరు జంపయ్య లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు బుధవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేత



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): వాజేడు మండలంలో గత సంవత్సరం ఏప్రిల్ 10న విద్యుత్ ప్రమాదంలో ఇట్టం అభినవ్ మృతిచెందగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 5 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కు బుధవారం అందజేశారు. ములుగు విద్యుత్ శాఖ కార్యాలయంలో ములుగు డిఈ నాగేశ్వరరావు సమక్షంలో ఏడిఈ ఆపరేషన్స్ స్వామి రెడ్డి, వాజేడు విద్యుత్ శాఖ హర్షద్ అహ్మద్ ఆధ్వర్యంలో ఐదులక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దురదృష్టశాత్తు ఈ ప్రమాదంలో బాలుడు మృతి చెందగా విద్యుత్ శాఖ అధికారులు శాఖ తరపున బాధిత కుటుంబానికి రావలసిన డబ్బులను మృతుని తల్లిదండ్రులు ఇట్టం నరేష్ శోభారాణి దంపతులకు అందజేశారు

# ఇది మధ్యతరగతులకు మేలు జరిగే బడ్జెట్

- బడ్జెట్ లో విద్యా ,వైద్య రంగానికి
- యువత ఉపాధికి ప్రాముఖ్యత
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తాం
- కేంద్ర నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి
- స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు: డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు
- గొర్రెకుంటలో బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు
- ప్రధాని మోడీకి పాలాభిషేకం



గీసుగొండ ఫిబ్రవరి5 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజలకు మేలు జరిగే విధంగా ఉందని,ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని బీజేపీ రాష్ట్ర నాయకులు,పరకాల ఇంచార్జి డా.పగడాల కాళి ప్రసాద్ రావ్ అన్నారు. బుధవారం గొర్రెకుంటలో 15వ డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ ఆద్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు బడ్జెట్లో నిర్మలా సీతారామన్ పెంచడంపై ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ బడ్జెట్ తో ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని,రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని,అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతోపాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు.ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు.సాధారణంగా బడ్జెట్ అంటే ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని,ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్,జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు.సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఈ బడ్జెట్లో తీసుకున్నామని అన్నారు.న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు.అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు.షిప్ బిల్డింగ్కు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు.పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని,50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు.ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని తెలిపారు.బడ్జెట్ లో విద్యా,వైద్యానికి,యువత ఉపాధికి పెద్దపీట వేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ మెంబర్ బిల్లా రమేష్,జిల్లా ఓబీసీ నాయకులు ఆడేపు రమేష్,రుద్రారపు శివకుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు రాజేష్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఎల్ సంధ్య,లింకపల్లి స్వామి,తలుగుల అనిల్,బూత్ అధ్యక్షులు జెల్లా నాగరాజు, కొట్టే భవాని,కొట్టే ప్రశాంత్,నారెడ్ల రాములు,మంద కోర్నెల్,నవనీత రావు, మల్లికార్జున్,కందుల రవివర్మ, అన్వేష్, శివకోటి,పిల్లల రవీందర్ గౌడ్, బందెల రేణుక,గుండె బోయిన రంజిత్,పోలేపాక కళ్యాణ్ బాబు,రాజ్ కుమార్,రజిత, అఖిల్,కల్పన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కస్టమర్ సర్వీస్ పాయింట్ సేవలను వినియోగించుకోవాలి

### ఫైనాన్షియల్ ఇంక్లూజన్ చీఫ్ మేనేజర్ వరంగల్ కుమార్

ఏటూరు నాగారం. ఫిబ్రవరి 5మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ వినియోగదారుల సేవా కేంద్రం ను ఖాతాదారులు సందర్శించి సేవలను సద్వినియం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆయన కస్టమర్ సర్వీస్ పాయింట్ ను ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఇక్కడ అకౌంట్లో ఎలా తీస్తున్నారు ట్రాన్సాక్షన్స్ ఏ విధంగా చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలైన అటల్ పెన్షన్ యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకాలను గురించి ఖాతాదారులకు తెలియజేసి ప్రతి అకౌంట్ కు ఈ బీమా సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. సర్వీస్ పాయింట్ లో లావాదేవీలు అకౌంట్లో ఓపెనింగ్ సంబంధించిన వివరాలకు రిజిస్టర్లు మెయింటైన్ చేయాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎస్బిఐ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలను అందించి ముందుండాలని అన్నారు. ఆయన వెంట బ్రాంచ్ మేనేజర్ ఆశిష్, కస్టమర్ సర్వీస్ పాయింట్ ఆపరేటర్ బోయిని శిరీష సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రానికి బడ్జెట్ పై అవగాహన లేకపోవడం సిగ్గుచేటు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి5 మేజర్ న్యూస్(సూర్య): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని,బడ్జెట్ కేటాయింపులన్ని వికసిత్ భారత్ లక్ష్యంగానే మోడీ అడుగులు వేస్తున్నారని,కాని రాష్ట్ర ప్రభుత్వానికి బడ్జెట్ పై అవగాహన లేకపోవడం సిగ్గుచేటని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకొ చేశారు. ఈ సందర్బంగా గంట రవికూమర్ మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు.గ్రామిన ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు.ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు.ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు.12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు బడ్జెట్ పై కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ బాబు, రత్నం సతీష్ షా,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్, టేకుమట్ల రేణుక, జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, కార్యాలయ సెక్రటరీ పెద్ది నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పొలెపాక మార్టిన్ లూథర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు భరత్ వీర్, బిజెపి మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ జిల్లా, మండల పదాధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొండపర్తి గ్రామ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన కొండపర్తి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ప్రైవేట్ సెక్రటరీ పవన్ సింగ్ లతో కలిసి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్ అంగన్వాడి భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, వాటర్ సప్లై తదితర అభివృద్ధి పనులను పరిశిలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామములో 79 బిపిఎల్ గృహాలు ఉన్నాయని, 370 మంది జనాభా జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యవసాయం చేసుకొనుటకు 10ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అమలు కు

# రాజకీయ పార్టీలు సహకరించాలి




### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్: ఎన్నికల నియమావళి అమలు కు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయం లో పట్ట భద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించే అంశంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిథులతో సమావేశం నిర్బహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాటారం, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసన మండలి సభ్యుల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికకు 215 మంది పురుషులు, 114 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. వీరి కోసం భూపాలపల్లి, మొగుళ్లపల్లి చిట్యాల, గణపురం, రేగొండ, టేకుమట్ల, కొత్తపల్లి గోరిలల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కాటారం డివిజన్ పరిధిలోకి వచ్చే ఉపాధ్యాయ శాసనమండలిలో 64 మంది పురుషులు, 19 మంది మహిళలు ఓటు హక్కు వినియోగానికి మహదేవపూర్, మహా ముత్తారం, మల్హార్ రావు, కాటారం, పలిమెలలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పట్ట భద్రుల శాసన మండలి ఎన్నికల్లో 1734 మంది. పురుషులు, 749 మంది మహిళలు ఓటు హక్కు వినియోగానికి మహాదేవపూర్, మహా ముత్తారం, మల్హార్ రావు, కాటారం, పలిమేలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీ అయిందని ఫిబ్రవరి 10వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామి నేషన్ల ఉప సంహరణకు ఫిబ్రవరి



13 వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి 3వ తేదీనఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బంధీగా అమలు చేయడానికి టీములు ఏర్పాటు చేశామని, ప్రచారానికి సంబంధించి అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమల్లో జిల్లా యంత్రాంగపు ఆదేశాలు పాటించాలని సూచించారు. ఈనెల 10వ తేదీన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా అందజేస్తామని ఆయన తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గానికి ఆర్డీఓ, మంథని నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మండలాలకు కాటారం సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎంసీఎంసీ నోడల్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ బాబా ,నవీన్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## కాళేశ్వరం మహా కుంభాభిషేకానికి జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం



### ఆహ్వాన పత్రికను అందచేసిన ఈఓ మహేష్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్: ప్రముఖ కాళేశ్వరం దేవస్థానంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరుగనున్న మహా కుంభాభిషేకం మహోత్సవాలకు ఆహ్వానిస్తూ బుధవారం ఐడిఓసి కార్యాల యం లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు ఆహ్వాన పత్రికను కాళేశ్వరం ఈవో మహేష్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లు వివరాలను ఈఓ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహా కుంభాభిషేకం మహోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశముందని, వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. మహా కుంభాభిషేకం మహోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మికంగా గొప్ప అనుభూతిని కలిగిస్తాయని, దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే ఏర్పాట్లకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్ ఫిబ్రవరి 05 ,మేజర్ న్యూస్ సూర్య: పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రెవెన్యూ, జాతీయ రహదారులు, నీటి పారుదల శాఖ అధికారులతో ఆయా పెండింగ్ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ, నవాబుపేట రిజర్వాయర్, జాతీయ రహదారుల పెండింగ్ పనులు, తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, సర్వే, లాండ్ రికారడ్స్ ఏడీ, ఎస్ఈలు, ఏఈలు, డీఈలు, ఈఈలు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి







**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వంచనగిరి ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

గీసుగొండ, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతతో రుచికరంగా లేదని, ఉడకని గ్రుడ్లు అందిస్తున్నారని , 300 విద్యార్థులుండగా భోజనం బాగలేనందున సుమారు 70 మంది విద్యార్థులు ఇంటి నుండి భోజనం తీసుకొస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బియ్యంలో పురుగులను గుర్తించి ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ , వారం రోజుల్లో లోపాలను సరిచేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నిర్మూలనకు సమన్వయంతో కృషి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ సూర్య: నులి పురుగుల నిర్మూలనకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఈనెల 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్లోని విసి సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో 1810 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో ఒక సంవత్సరం పిల్లలు మొదలుకొని 19 సంవత్సరాల లోపు ఉన్న 1,81,807 పిల్లలందరికీ ఈ నెల 10వ తేదీన తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. అందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 10వ తేదీ మాత్రలు వేయని వారికి తిరిగి ఫిబ్రవరి 17న వేయాలని ఆదేశించారు. ఈ నెల 10న అనారోగ్యంతో ఉన్న పిల్లలను గుర్తించి, వారిని ఈ నెల 17తేదీన వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మాత్రలు వేయడం వల్ల పిల్లల్లో నులి పురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంద్యం సమస్య ఉపశమనం కలిగి పిల్లల్లో చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. ఈ విషయంపై విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు గ్రామాల్లో టాం టాం వేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిబ్బంది పర్యవేక్షణలోనే పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కలెక్టర్ అన్నారు. ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు



సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగేలా చూడాలని అన్నారు . ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు , స్వచ్ఛంద సంస్థలు ప్రజలలో అవగాహన కల్పించి జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# గార్డెన్ ఫెస్టివల్ పోటీల్లో ఉద్యాన విభాగంలో అవార్డు

**హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 4న నిర్వహించిన గార్డెన్ ఫెస్టివల్ పోటీల్లో ఉద్యాన విభాగంలో జయశంకర్ భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయానికి ఉత్తమ ఉద్యాన విభాగంలో రోలింగ్ ట్రోఫీ, గోల్డెన్ గ్రీన్ సర్టిఫికేట్ లభించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన 8వ గార్డెన్ ఫెస్టినల్,2వ అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్ ముగింపు ఉత్సవం సందర్భంగా ఈ అవార్డు ప్రదానం చేశారు జిల్లా తరుపున జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి కె శ్రీకాంత్ రెడ్డి ఈ అవార్డును రాష్ట్ర ఉద్యాన పట్టు పరిశ్రమ సంచాలకుల చేతులమీదుగా అందుకున్నారని తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్ లో ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి కె.శ్రీకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నుమర్యాదపూర్వకంగా కలిసి అవార్డును అందజేశారు.

## హెచ్.పి పెట్రోల్ పంపు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



గీసుగొండ ఫిబ్రవరి5 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ధర్మారం శివారు లో ని హెచ్. పి పెట్రోల్ పంపు (సరిత క్వాలిటీ ఫ్యూయల్ )ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్ కవితసం తోష్ బృందం సుమారు 300 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు.కార్యక్రమంలో సరిత క్వాలిటీ ఫ్యూయల్ యాజమాన్యం తోట సంతోష్, వైద్యులు లక్ష్మణ్,శ్రీనాథ్,నవీన్,రమేష్ డి. ఎం. ఓ. శాంతి స్వరూప్,బంకు సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



గీసుగొండ ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రానికి చెందిన వీరాటి బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్,అల్లం మర్రెడ్డి మృతుని కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మాజీ సర్పంచ్ కోల కుమార స్వామి,పొగాకు బిక్షపతి, ధోనికల శ్రీనివాస్,కామని రమేష్,రవీందర్,వెంగల రాజు,దౌడు రాజేష్, కోల రమేష్,చాడ శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవరెడ్డి,వీరగోని రమేష్,పొగాకు మల్లేశం,విరాటి మాధవరెడ్డి ,వటుకుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును తిరిగి పునరుద్ధరించాలి

**నగరంపల్లి మీదుగా గుర్రంపేటకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలి**

**డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం లో చెప్పినా ఫలితం శూన్యం**

**దాటవేస్తున్న ఆర్టీసీ అధికారులు**

**ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంతాల ప్రజలు**

గణపురం రూరల్ ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య: గతంలో నడిపిన విధంగా గణపురం హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని గణపురం మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. భూపాల పల్లి ఆర్టీసీ డిపో ఏర్పడక ముందు పరకాల డిపో నుండి ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసు హనుమకొండ కు వెళ్లి రాత్రి 9 గంటల తర్వాత పరకాల రేగొండ, గాంధీనగర్ మీదుగా గణపురం చేరుకొని ఇక్కడే నైట్ హాల్ట్ చేసి తిరిగి ఉదయం 5 గంటలకు జంగాలపల్లి ములుగు హనుమకొండ మీదుగా హైదరాబాద్ వెళ్ళేది. దీంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఉదయం గణపురం చేరుకొని నైట్ హాల్ట్ బస్సులో వెళ్లేవారు. దీంతో వివిధ పనుల కోసం వెళ్లే వారికి ఎంతో సౌకర్యంగా ఉండేది కొద్దిరోజులపాటు భూ పాలపల్లి డిపో నుండి కూడా అప్పటి స్పీకర్ మధుసూదనాచారి చొరవతో ఉదయం వేళ హైదరాబాద్ బస్సు సర్వీసును నడిపించారు. అనంతరం టార్గెట్ రావడంలేదని ఆర్టీసీ అధికారులు బస్సును రద్దు చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన గణపురం మండల కేంద్రం నుండి కనీసం ఒక్క ఎక్స్ ప్రెస్ ఆర్టీసీ బస్సు కూడా లేకపోవడం పట్ల మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గతంలో పరకాల డిపో నుండి వెళ్తుర్లపల్లి క్రాస్ మీదుగా కొండాపూర్ గుర్రంపేటకు ఆర్డినరీ బస్సు వెళ్ళేది ఆ బస్సును



కూడా రద్దు చేయడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుర్రంపేటకు వెళ్లే బస్సును పునరుద్ధరిస్తూ నగరంపల్లి అప్పయ్యపల్లి సీతారాంపురం కొండాపురం మీదుగా గుర్రంపేట వెళ్లే విధంగా బస్సు సర్వీసును కొనసాగించాలని వాగవతలి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును తిరిగి ఉదయం 5 గంటలకు వెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈమధ్య ఏర్పాటు చేసిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో కూడా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఫోన్ చేసి బస్సులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసినా ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రజల కోరిక మేరకు హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సుతోపాటు నగరంపల్లి, అప్పయ్యపల్లి, మీదుగా గుర్రంపేటకు బస్సులు నడపాలని కోరుతున్నారు.

## నర్సంపేట మైనారిటీ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

నర్సంపేట, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మైనారిటీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డాక్టర్ టి రమేష్. తనిఖీలో భాగంగా విద్యార్థుల వసతి, వంటగది, స్టోర్ రూమ్ నిల్వలను మరియు వంట సరుకులు నాణ్యతను పరిశీలించారు. అంతే కాకుండా ఇంటర్మీడియట్ ల్యాబ్, ప్రాక్టికల్ రూమును పరిశీలించి సిబ్బందిని హెచ్చరించారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులను సంఖ్యా పెంచే విధంగా ప్రయత్నాలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు తగు సూచనలు చేశారు. వీరితో డి ఐ ఈ ఓ సుమన్ శ్రీధర్, మైనారిటీ సంక్షేమ శాఖ సూపర్డెంట్ బి. విజయ్ పాల్ రెడ్డి



పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స సులభం

**ఆ వ్యాధి శాపం, పాపం కాదు**

**సకాలంలో చికిత్స చేయించుకోవాలి**

**బాలికలు ప్రత్యేక సమయాల్లో వ్యక్తిగత శుభ్రత పాటించాలి**

**గణపురం వైద్యాధికారిణి డాక్టర్ అనూష**

గణపురం,ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య:కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స సులభమని ఆ వ్యాధి శాపం, పాపం కాదని సకాలంలో చికిత్స చేయించుకోవాలనీ గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి



అల్లూరి అనూష అన్నారు. బుధవారం గణపురం మోడల్ పాఠశాలలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు అందులో భాగంగానే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు కుష్టు వ్యాధి వంశ పారంపర్యం కాదని శాపం, పాపం అంతకన్నా కాదని ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యానికి దారి తీయదన్నారు. అదేవిధంగా






బాలికలు చదువుకునే సమయంలో శారీరకంగా మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని వాటిని అధిగమించేందుకు ముఖ్యంగా ప్రత్యేక సమయాల్లో వ్యక్తిగత పరిశుభ్రత పాటించి మానసిక ఒత్తిడిని జయించాలని డాక్టర్ అనూష సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరిత, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి , మహిళ పోలీసు సిబ్బంది ఏఎన్ఎం వినోద, ఆశా సుమలత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వరంగల్ ను రెండో రాజధానిగా తీర్మానం చేయాలి

### వరంగల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు తక్షణం పూనుకోవాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి5 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ ను తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానిగా శాసనసభలో తీర్మాణం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.వరంగల్ లోని శివనగర్ సిపిఐ కార్యాలయం తమ్మెర భవన్ లో తాళ్లపెల్లి రహేలా అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వరంగల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని,వరంగల్ ను తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానిగా చేసేందుకు శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల విషయం ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న రీతిలో అమలవుతు న్నాయని  అన్నారు.తక్షణం అర్హులైన రైతులందరికీ






రైతు భరోసా అందించాలని,పంటల బీమా పథకం,కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు,పించన్ల పెంపు లాంటి హామీల అమలుకు తక్షణం పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.  రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, హామీల అమలు ఇలానే కొనసాగిస్తే ప్రజల్లో వ్యతిరేకతకు గురికావాల్సిన పరిస్థితి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచుతూ చేసిన హామీ,ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని అన్నారు.200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రూ .500 లకు గ్యాస్ సిలిండర్ హామీలు కొంతవరకు అమలవుతున్నా, పేదలందరికీ రేషన్ కార్డులు లేకపోవడం,పలు సాంకేతిక కారణాల నేపథ్యంలో ఈ హామీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మేకల రవి,రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కె బాష్ మియా,పనాస ప్రసాద్, నాయకులు బుస్సా రవీందర్,గన్నారపు రమేష్, అక్కపల్లి రమేష్,గుంపెల్లి మునిశ్వరుడు,గుండె బద్రి,సంగి ఎలేందర్, ఓర్సు రాజు,ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.6:36 ్కఙ 2/5/2025 గ్బిట్చ్బుబ్జ్బుజూ ్కఱుటఙ్ఞొజ్ఛిరుఘ ఖిఱుడ్బ: ఇంటిమేషన్ ఇవ్వండి ఫస్ట్ పేజీలో

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

### వచ్చే పది ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రఘునాథ్ పల్లి, ఫిబ్రవరి 05 ,మేజర్ న్యూస్ సూర్య: మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంట గదిని పరిశీలించి, పరిశుభ్రత చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.అనంతరం 8వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.  నిర్వహించిన మాక్ టెస్ట్ లోని గణితం సబ్జెక్టులో వచ్చిన మార్కుల గురించి, ఎఫ్ఏ-2, ఎస్ఏ-2 మార్కుల గురించి తెలుసుకొని, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా, వాటిలో ఏ ఏ సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారని ఆరా తీశారు.ఈ క్రమంలో గణితంలోని వివిధ అంశాలపై



క్లుప్తంగా సాధన చేయించాలని, హిందీ, సంఘీకం సబ్జెక్టులు, అలాగే వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థినులకు సూచిస్తూ వచ్చే పది ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచిగా నిద్రించాలని, సమయానికి ఆహారాన్ని తీసుకోవాలని, బలవర్ధకంగా ఉండాలని, తద్వారా చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందని తెలిపారు.అలాగే పాఠశాలలో ఫిర్యాదు పెట్టెను ఏర్పాటు చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. తనిఖీలో కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జీసీడీఓ గౌసియా బేగం, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





### కేసీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ సూర్య; తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను బుధవారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే, శాలువాతో సన్మానించారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి





వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి5 మేజర్ న్యూస్ సూర్య: ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం జంక్షన్ వద్ద గొర్రెకుంట నుండి కొత్తపేట వైపు వెళ్ళు లారీ ముస్త్యాలపల్లి నుండి కాశీబుగ్గ వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ని ఢీకొట్టగా మోటార్ సైకిల్ పై వెళ్తున్న ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన సిద్దోజు సదానందం వయస్సు 55 సంవత్సారాలు ను అతి వేగంగా లారీ ఢీకొట్టగా తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు అని మృతుడి భార్య సిద్దోజు రమ ఫిర్యాదు చేశారు.మృతుడి బార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎనుమాముల ఇన్స్పెక్టర్ ఏ. రాఘవేందర్ తెలిపారు.

# భవన నిర్మాణ పనులను నాణ్యంగా వేగంగా పూర్తి చేయాలి



### మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5,మేజర్ న్యూస్ (సూర్య ): భవన నిర్మాణ పనులను నాణ్యంగా వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఉన్న మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన నిర్మాణం జరుగుతున్న బ్లాకులను పరిశీలించారు, షెడ్యూల్ ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా భవన నిర్మాణ పనులను నాణ్యంగా వేగంగా పూర్తి చేయాలని, సంబంధిత ఇంజనీరింగ్





సిబ్బందికి సూచించారు.ప్రస్తుతం నిర్వహించబడుచున్న కాలేజీ వసతి గృహంలో వైద్య విద్యార్థులకు త్రాగునీరు సరఫరా విద్యుత్ సదుపాయం, తదితర సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు.సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, సంబంధిత ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు త్వరగా పరిహారం అందే విధంగా

# తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ, ఫిబ్రవరి 05 ,మేజర్ న్యూస్ సూర్య: పరకాల డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల మీదుగా వెళ్తున్న గ్రీన్ ఫీల్ హైవే భూములకు సంబంధించి పలువురు రైతులకు పరిహారం అందించడం జరిగిందని, మిగిలిన రైతుల వద్ద నుండి డాక్యూమెంట్స్ సేకరించి వారికి త్వరగా పరిహారం అందేవిధంగా తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల డివిజన్ పరిధిలో గ్రీన్ఫీల్ హైవే కోసం సంబంధిత భూముల రైతులకు పరిహారం చెల్లింపు అంశంపై నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, పరకాల, దామెర, శాయంపేట, మండలాల్లో సంబంధిత రైతులకు ఇప్పటి వరకూ ఎంతమందికి ఇంకా పరిహారం చెల్లించాలనే






వివరాలతో పాటు క్షేత్ర స్థాయి పరిస్థితులను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భూములిచ్చిన రైతులలో పరిహారం అందని రైతుల నుండి డాక్యుమెంట్స్ సేకరించి పరిహారం అందించి త్వరగా భూసేకరణ ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత రైతులతో స్థానిక తహసీల్దార్లు మాట్లాడి పరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు జగన్ మోహన్ రెడ్డి, జ్యోతి వరలక్ష్మి దేవి, విజయలక్ష్మి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



## ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్: ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగుల బాధ్యత అత్యంత కీలకమని, విధుల నిర్వహణలో ఉత్తమ సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్-4 ద్వారా ఎంపికై కలెక్టరేట్ లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ సహాయకులతో ముకాముఖీ అయ్యారు. ముందుగా గ్రూప్ 4 ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో అంకితభావం, సేవా దృక్పథంతో పని చేయాలని, వివిధ సేవల నిమిత్తం ప్రజలు వస్తుంటారని సేవల్లో మన్ననలు పొందాలని సూచించారు. ఫైల్స్ నిర్వహణలో సలహాలు, సూచనలు కొసం పై అధికారులు సూచనలు తీసుకోవాలని, పెండింగ్. లేకుండా ఎప్పటి కపుడు క్లియర్ చేయాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అంకితభావం, నిబద్ధత సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. విధులను నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరారని, మీరందరు ఎంతో కృషి పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించారని, ఆ స్ఫూర్తి, పట్టుదలను విధుల నిర్వహణలో పాటిస్తూ ప్రజలకు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తా నాజీ వాకడే



వరంగల్ టౌన్, 05, మేజర్ న్యూస్ సూర్య: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు.బుధవారం వరంగల్ స్టేషన్ రోడ్ లో గల మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ గిర్మాజిపేట లో ఏర్పాటుచేసిన కాకతీయ టౌన్ వికలాంగుల సమాఖ్య ఏర్పాటు చేసిన నెలవారి సమావేశానికి కమిషనర్ ముఖ్య అతిథి గా హాజరై పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ దివ్యాంగుల కు చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపిన కమిషనర్ దివ్యంగులు నిర్వహిస్తున్న పుస్తకాన్ని (రిజిస్టర్ ) ను పరిశీలించారు. ఎవరైనా దివ్యాంగులు సంఘాలలో చేరకుంటే వారికి కూడా మెప్మా అధికారులు కొత్త సంఘాల ఏర్పాటుకు సహకరిస్తారని దివ్యంగులకు ప్రభుత్వం తరపున అందాల్సిన పథకాలను కార్పొరేషన్ తరపున అమలు చేసేలా చూస్తామని తెలిపారు. దివ్యంగులు ఎవరు నిరుత్సాహ పడవద్దని సంకల్ప బలం తో ముందుకు సాగాలని కమిషనర్ వారికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, మెప్మా టీఎంసీ రమేష్, సిఓ రాజ్ కుమార్, ఆర్పి రాజేందర్, కాకతీయ టౌన్ వికలాంగులు సమాఖ్య ఓబీ ఈ సి మెంబెర్ లు తదితరులు పాల్గొన్నారు.



# అసమానతలను సరి చేయడానికే వర్గీకరణ

**మాదిగల, మాదిగ ఉపకులాల కలసాకారమైంది**

**30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది**

**షెడ్యూల్ కులాల్లో ఉన్న అందరం అన్నదమ్ములమే**

**పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు అభినందనలు**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి5,మేజర్ న్యూస్(సూర్య): మాదిగల,మాదిగ ఉపకులాల కల సాకారమైందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు షెడ్యూల్ కులాలను ఏబీసీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి మాదిగ,మాదిగ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలాలు, రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు కావాలని అన్ని వర్గాలకు అందాలని గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమం జరిగిందని తెలిపారు. దండోరా ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో పాటు సమాజమంతా కూడా సంఘీభావం తెలిపిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా కొన్ని న్యాయపరమైన సమస్యల వల్ల వర్గీకరణ కాలేదని వెల్లడించారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం రాజ్యాంగానికి లోబడి వర్గీకరణ చేపట్టవచ్చని వెల్లడించిందని తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కేబినెట్ సబ్ కమిటీని వేసి, దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ఏకసభ్య కమిషన్ వేశారన్నారు. ఏకసభ్య కమిషన్ కేబినెట్ సబ్ కమిటీకి అందజేసిన నివేదికను సబ్ కమిటీ ఆమోదించి నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపారన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని, షెడ్యూల్ కులాల్లో ఉన్న అందరం కూడా అన్నదమ్ములమేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాలలో ఉన్న అసమానతులను సరిచేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశమని వివరించారు. చేవెళ్ల సభలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే షెడ్యూల్ కులాలకు 18 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారని కాబట్టి జనాభా ప్రాతిపదికన తక్షణమే షెడ్యూల్ కులాల రిజర్వేషన్లను 15 నుంచి18 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది మాకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఎవరో బిక్ష పెట్టాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు. మా హక్కును మాత్రమే మేము అడుగుతున్నామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచి ఏమాత్రం కాలయాపన లేకుండా తక్షణమే అమలుకు





కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాని సమయంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణను అమలు చేసే ప్రణాళికను రూపొందిం చడం సంతోషించదగిన విషయమని తెలిపారు. దేశంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎవరైతే వెనుకబడి ఉన్నవాళ్లకు, అనేక దశాబ్దాలుగా అణిచివేయబడిన వారికి, గ్రామాలలో అవమానాలు భరిస్తూ అంటరానితనాన్ని అనుభవిస్తున్నా వాళ్లందరికీ జీవితంపై భరోసా కల్పించేందుకు రాజ్యాంగంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి సమానత్వాన్ని సాధించే దిశగా రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనందరికీ ఆరాధ్య దైవమని రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు సంక్రమించడం ద్వారానే ఈరోజు దళితుల జీవితాల్లో వెలుగులను నిండాయని తెలిపారు. 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమానికి నాయకత్వం వహించి అనేక రకాల ఒడిదుడుకులను ఎదుర్కొని వర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ అభినందనలు తెలియజేశారు. 30 సంవత్సరాల మా పోరాటానికి, సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ మారుజోడు రాంబాబు,స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోసి యోషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమార స్వామి,మారపాక వసంత్,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,బూర్ల లత శంకర్,గుర్రం రాజు,పురుమాని రజాక్ యాదవ్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,చింత ఎల్లయ్య,నీల సోమయ్య, సున్నం యాదగిరి,తోట సత్యం,గట్టు కోటేశ్వర్,ఐలపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటా

**మాజీ మంత్రి**

**ఎర్రబెల్లి దయాకర్ రావు**



పర్వతగిరి (ఫిబ్రవరి 5 )సూర్య న్యూస్ : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు శివారు నరగోడ్ల తండకి చెందిన టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన కార్యకర్తల కుటుంబానికి 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణీ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఇబ్బంది పడకూడదని ముందు చూపుతో కెసిఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడంలో భాగంగా వారికి ఇన్సూరెన్స్ కల్పించి అండగా ఉన్న ఏకైక పార్టీగా బిఆర్ఎస్ పార్టీ నిలిపారు. అందులో భాగంగానే బుధవారం పర్వతగిరి మండలం ఏనుగల్లు శివారు లోని నర్రగోడ్ల తండాకి చెందిన అసవత్ లక్ష్మణ్ కుటుంబానికి 2 లక్షల రూపాయలు చెక్కులు అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్ , ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచులు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, ఈర్య నాయక్, సీనియర్ నాయకులు, రంగు కుమార్ గౌడ్, భిక్షా నాయక్, జలపతి, చిరుత విజయ్, బాబు, వెంకన్న, రవి నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయండి



### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### బడ్జెట్ రూపకల్పనపై వింగ్ ఆధికారులతో సమావేశం

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 05 ,మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బడ్జెట్ రూపకల్పన పై బుధవారం ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని బడ్జెట్ రూపకల్పనలో పాటించాల్సిన విధి విధానాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బడ్జెట్ రూపకల్పనలో భాగం గా 18 జనవరి రోజున సమాచారం అందజేత పై సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని అందుకు అనుగుణంగా ఆయా విభాగాలు వాస్తవ సమాచారం అందజేసి బడ్జెట్ రూపకల్పనకు సహకరించాలని తెలిపారు. 2024-25 బడ్జెట్ సమాచారాన్ని దృష్టి లో కార్పొరేషన్ అవసరాలకు అనుగుణంగా 2025-26 ముందస్తు అంచనాలతో (రివైజ్డ్) ఆదాయ వ్యయ అంచనాల తో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లు అన్ని విభాగాల నుండి బడ్జెట్ సంబంధిత సమాచార సేకరణ చేసి సమన్వయం తో బడ్జెట్ ప్రతిని రూపొందించాలని పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్ లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కు కేటాయింపులు చేయాలని మున్సిపల్ చట్టం-2019 లో పొందుపరచడం జరిగిందని అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉండాలని ప్రీ బడ్జెట్ సమావేశం ఏర్పాటు కు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్ కు లేఖ రాయాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున బడ్జెట్ సమావేశం నిర్వహణకు ఎన్నికల కమిషనర్ (ఈ సి ఐ) అనుమతి కోసం లేఖ రాయాలని తెలిపారు. బడ్జెట్ లో ప్రభుత్వ పథకాల నమోదుకు జీ హెచ్ ఎం సి వంటి గ్రేటర్ కార్పొరేషన్ లలో ఎలాంటి విధానాలు పాటించి బడ్జెట్ లో పొందుపరుస్తున్నారో అవగాహన ఏర్పరచుకోవాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ , డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్నరాణి, రాజేశ్వర్ హెచ్ వో లు రమేష్ లక్ష్మారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈ లు సుపరింటెంట్ లు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పరామర్శ

### కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం నాయకులు భూక్యా రామోజీకి పితృవియోగం

వర్ధన్నపేట,05పిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం మండల నాయకులు భూక్యా రామోజీ కు,పితృవియోగం జరగింది.వర్ధన్నపేట మండలంలోని రామోజీ కుమ్మరిగూడెం తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం మండల నాయకులు భూక్యా రామోజీ తండ్రి భూక్యా నిమ్మా నాయక్(80) మంగళవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలిసిన వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించడంతో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జెడ్పీటీసీ,ఐనవోలు దేవస్థాన కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ లు మృతుని స్వగృహానికి చేరుకొని భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతి బానుప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రాములు,మాజీ సర్పంచ్ భూక్యా మంగ్యా,దేవస్థాన డైరెక్టర్ ఖీమా నాయక్,మాజీ ఎంపీటీసీ సూరారాపు నిరంజన్,భూక్యా మల్లు,భూక్యా శంకర్, ఉప్పునూతల దేవేందర్,భూక్యా చిన్న శంకర్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తూల్ల రవి,తదితరులు పాల్గొన్నారు

# స్త్రీనిధి రుణాల రికవరీ శాతాన్ని మరింతగా పెంచాలి

### సమాచార సంక్షిప్త పరికారాలను ఎంతో జాగ్రత్తగా వినియోగించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగాం అర్బన్, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ సూర్య: స్రీ నిధి రుణాల రికవరీ శాతాన్ని మరింతగా పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షా షేక్ అన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ౚ అధ్యక్షతన వీఓఏలు, డీపీఎంలతో రుణాల రికవరీ, అందుకోసం జిల్లాకు కేటాయించిన సమాచార సంక్షిప్త పరికారాలపై శిక్షణా కార్యక్రమాన్ని





నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదిన రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాకు రానున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో స్త్రీనిధి రుణాల రికవరీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆ రుణాల రికవరీ శాతాన్ని మరింతగా పెంచాలని సూచించారు. అలాగే రుణాల విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఈ సమాచార సంక్షిప్త పరికరాల ద్వారా పూర్తి వివరాలను నిశితంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వీటిని ఉపయోగించాలని తెలిపారు. అనంతరం ఈ పరికరాలను వీఓఏలకు కలెక్టర్ పంపిణీ చేశారు. అంతకుముందు ఈ పరికరాల వినియోగంపై క్షుణ్ణంగా వీఓఏలకు శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి కృపారాణి, స్త్రీనిధి ఆర్ఎం నిర్మల, డీపీఎంలు, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.



## నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

# వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ , ఫిబ్రవరి 0 5 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 10 వ తేదీన జిల్లాలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ(నట్టల నివారణ ) కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి గా విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 10తేదీన నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 1 సంవత్సరా నుండి 19 సంవత్సరా లోపు వయసు పిల్లలు 2 లక్షల36 వేల 488 మంది ఉన్నారని వీరందరికి అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజన అనంతరం ఇవ్వడం జరుగుతుందన్నారు. నులి పురుగుల




వల్ల పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరుగకపోవడం, నీరసంగా ఉండటం రక్త హీనతతో చదువు పై శ్రద్ధ చూపించలేక పోతారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారి, అన్ని సంక్షేమ శాఖల, విద్యా సంస్థల అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రజలకు నులి పురుగులు ఎలా వ్యాపిస్తాయి ఆరోగ్యం పై వాటి ప్రభావం, రక్త హీనత, మాత్రలు వేసే విధానం, తల్లి దండ్రులకు ఏఎన్ఎం లు, ఆశాలు అవగాహన కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ పరిధిలోని పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు ఇప్పించాలన్నారు. ఒక వేళ ఆ రోజు ఏదైనా కారణాలతో వేయలేక పోయిన వారికి ఫిబ్రవరి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలన్నారు. నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలను వేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద సంబంధిత మెడికల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ మైక్రో యాక్షన్ ప్లాన్ ను వివరించారు. 1 సంవత్సరం నుండి 2 సంవత్సరా వరకు సగం మాత్ర, 2 నుండి 19 సంవత్సరా ల వారికి పూర్తి మాత్ర ఇవ్వడం జరుగుతుందని ఇది నమిలి మింగాలని తెలిపారు. ఈ మాత్రల వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రోగ్రాం అధికారులు వారికి కేటాయించిన పిహెచ్సిలలో పర్యవేక్షిస్తారన్నారు. సమావేశంలో జెడ్పి సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మెప్మా డీఎంసీ రజిత రాణి, పాల్గొన్నారు.

---

### స్థానిక సంస్థల్లో 42 శాతం ప్రకటించిన

## కాంగ్రెస్ కు కృతజ్ఞతలు

### జాతీయ బిసి సంఘం జిల్లా ఇంచార్జి సమ్మయ్య



మల్హర్, ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సం స్థల ఎలక్షన్ లో 42% ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపినట్లుగా జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య బుధవారం ఒకప్రకటలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఉద్యమంలో ముందు నడిచి జయశంకర్ సార్ స్ఫూర్తి తోటి అన్ని వర్గాల ప్రజలు ఉద్యమం చేశారని,ఉద్యమంలో బీసీ బిడ్డలు శ్రీకాంత్ చారి కిష్టయ్య చాలామంది ప్రాణ త్యాగం చేశారన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ఏర్పడ్డదని, బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు పరిపాలించి బీసీలను బానిసలాగా చూశారని, రాజకీయంగా బీసీలను అనగా తొక్కారని ఆరోపించారు. బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయని బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎలక్షన్ లో 34 % ఉన్న బీసీలను 23%కు తగ్గించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ నాయకులకు బీసీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత పార్టీ ఇచ్చిన ప్రకారం బిసి రాష్ట్రంలో కులగణనలో బీసీ కులగన చేయడం జరిగిందన్నారు.42 % రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తానని అసెంబ్లీ ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ బిజెపి పార్టీలో కళ్ళు తెరిచి బీసీల పార్టీ వైఖరి ప్రకటించాలన్నారు.

---

# గణతంత్ర రాజ్యంలో గల్లంతైన గణంకాలు



### పసులాది ముఖేష్ బీఎస్పీ ములుగు జిల్లా ఇంచార్జ్

గోవిందరావుపేట ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగం సాక్షిగా గణతంత్ర రాజ్యంలో గణాంకాలు గల్లంతయాయని బిఎస్పి జిల్లా ఇన్చార్జి పసులది ముఖేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ కుల జనాభాను తగ్గించి అగ్రకులాల జనాభాను పెంచారు. 8 శాతం ఉన్న అగ్రకులాలు 5శాతం పైగా పెరిగితే 51 శాతం ఉన్న బీసీలు, 18 శాతం ఉన్న ఎస్సీలు పెరగరా అని ప్రశ్నించారు. సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి రంగాల్లో బహుజనులను అణచివేసే కుట్ర ప్రభుత్వం చేస్తుందని బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ పసులాది ముఖేష్ ధ్వజమెత్తారు. 2014 సంవత్సరంలో కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే పేరుతో చేసిన గణాంకాలకు నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గుణాంకాలకు పొంతనలేదని ఈ సర్వేను తిరస్కరిస్తున్నట్టు తెలిపారు. 2014 నుండి 2024 వరకు అగ్రకులాల జనాభా ఐదు శాతానికి పైగా పెరిగినట్లు లెక్కలు చూపిస్తున్నారు, బీసీ జనాభా మాత్రం ఐదు శాతం తగ్గినట్లు లెక్కలు చూపిస్తున్నారు. ఇది బీసీలను అణిచివేసే కుట్ర అని ఎద్దేవా చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా నేడు జరిగిన 17% గా తగ్గిస్తూ తప్పుడు లెక్కలు చెప్పారన్నారు. అగ్రకులాలలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉపాధి పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఏ విధంగా నష్టపోతున్నారు ఈ సర్వే తెలుపలేదన్నారు. లోక్ సబ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు తూతూ మంత్రంగా సర్వే చేపట్టి 80శాతం ఉన్న బహుజనులకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడు శాతం ఉన్న జనాభా కు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ ఎట్లా వర్తిస్తాయో ప్రజలు ఈ కుట్రను గుర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలో కుల ఉద్యమాలతో పాటు రాజకీయ వాటాలను పెంచే ఉద్యమాలను బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. త్వరలో ఈ విషయంపై కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కోకిల అజయ్ కుమార్, గోవిందరావుపేట్ మండల నాయకులు సంఘీ శివ, చల్వాయి గ్రామ నాయకులు బొమ్మకంటి ప్రభు కిరణ్, కన్నం ప్రవీణ్, గడ్డం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు మెచ్చేలా అన్ని ఏర్పాట్లు చేయాలి

### కుంభాభిషేకం విజయవంతానికి సమిష్టి కృషి చేయాలి

### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### మహా కుంభాభిషేకం ఏర్పాట్ల పరిశీలన గోడపత్రికల ఆవిష్కరణ

కాళేశ్వరం ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య: దర్శనానికి వచ్చే భక్తుల మెచ్చేలా ఏర్పాట్లు చేయడంతో పాటు మహా కుంభాభిషేకం మహోత్సవాల విజయవంతానికి సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కాళేశ్వరం దేవస్థానంలో మహా.కుంభాభి షేకం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహా కుంభాభిషేకం గోడపత్రి కలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం దేవస్థానంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభిషేకం కార్యక్ర మాలను విజయవంతం చేయాలని సూచించారు. వచ్చే భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దాదాపు 42 సంవత్సరాలు తరువాత జరుగుతున్న కార్యక్రమమని చాలా ప్రాధాన్యత ఉందని అన్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కార్యక్రమం అని, భవిష్యత్తులో ఇతర దేవాలయాల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి అవకాశం ఉందని విజయవంతం చేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. భక్తులు, యంత్రాంగం పరస్పర సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ప్రధాన గోపురం ముందు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



భక్తులు కార్యక్రమం వీక్షించేందుకు వీలుగా ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు రద్దీ నియంత్రణ, క్యూ పాటించడానికి వీలుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాలయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ సుమలత, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్వో శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు







## శ్రీ బాలాజీ జువెలర్స్,పాన్ బ్రోకర్స్ షాప్ ను ప్రారంభించిన ఎర్రబెల్లి



రాయపర్తి, ఫిబ్రవరి 5(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలో బస్టాండు సమీపంలోని శ్రీ బాలాజీ జువెల్లర్స్,పాన్ బ్రోకర్స్ షాప్ ను బుధవారం మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఈ షాపు ఉండడం వలన గ్రామీణ ప్రాంతాల వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు,ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, భూక్యా బద్రు నాయక్, పోగులకొండ వేణు, ముద్రబోయిన సుధాకర్,కొమ్ము రాజు, ఉబ్బని సింహాద్రి,తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం అధ్యక్షుడు పులి సోమయ్య ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, ఫిబ్రవరి 5(మేజర్ న్యూస్ సూర్య): మండల గౌడ సంఘం మండల అధ్యక్షుని గా ఎన్నికైన మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి సోమయ్య ను బుధవారం బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అధ్యర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పులి సోమయ్య గత 40 సంవత్సరాలనుండి ప్రజల కు సేవ చేస్తు ఒక నిబద్ధత కలిగిన నాయకుని గా వుంటున్నారని అన్నారు, మండలంలో ఉన్న గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేయా లన్నారు రాబోయే రోజులలో ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని అకాక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండీ నయీమ్,కర్ర రవీం దర్ రెడ్డి,సోమేశ్వర్ రావు,సత్యనారాయణ రావు, ఉపేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



రాయపర్తి, ఫిబ్రవరి 5(మెజర్ న్యూస్ సూర్య): :మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం ఆయన చిత్ర పటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన గాధరి యాకయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన పార్ధవ దేహానికి సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,రైతు బంధు మాజీ అద్యక్షుడు ఆకుల సురేందర్ రావు,పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఉపస్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ చేడుపాక కుమార్,వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి



మరిపెడ, ఫిబ్రవరి 05,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో వద్దిరాజు రవిచంద్ర ఎంపీ నిధుల ద్వార మూడు లక్షల 50 వేల రూపాయల విలువగల రెండు హైమాస్ట్ లైట్ల ను ఊరి ప్రక్క తండాలో మరియు గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతుయని అన్నారు.పార్టీ అధికారంలో లేకున్నా గ్రామానికి హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేకంగా గ్రామము నుండి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పులుసు చిరంజీవి మాజీ వార్డ్ మెంబర్ బోడపట్ల రవి,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యామిని రామమూర్తి, సోమగాని శ్రీనివాస్,గ్రామ నాయకులు బోడపట్ల సుధాకర్,కోట వెంకటరెడ్డి, గాయం జగదీశ్వర్ రెడ్డి,గంట్ల సోమిరెడ్డి,గడ్డం ఉపేందర్ రెడ్డి, బోడపట్ల రేనయ్య, ఆనబత్తుల పరమేష్,రేఖ ఉప్పలయ్య గ్రామ యూత్ నాయకులు బై రోజు దేవేంద్ర చారి, సుంకు శ్రీనివాస్, సూరబోయిన ప్రవీణ్ కుమార్, నాగరాజు, లింగ్యా,బర్మావత్ శ్రీరాములు,సేవ్య,భద్రు, నాగ్య, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి

## హుస్సేన్ నాయక్ చేయూత..

## రూ.25 విరాళం అందజేత



కేసముద్రం,ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి తండాలో చేపట్టిన దుర్గమ్మ తల్లి గుడి నిర్మాణాని ఎస్టీ కమిషన్ జాతీయ కమిటీ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తన వంతు సహాయంగా రూ.25 వేలు విరాళం పంపించగా బీజేపీ నాయకులు బుధవారం గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ హరీష్ నాయక్,పొదిల నరసింహారెడ్డి, గాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వర చారి, ఉప్పు నూతల రమేష్, భూక్య రవి,తేజావత్ పవన్ , గుగులోత్ బోజ్య, గుగులోతు భీమా నాయక్, బానోత్ బాలు నాయక్, బానోత్ వెంకన్న నాయక్, బానోత్ సంపత్, బాదావత్ సుమన్ నాయక్, సురేష్ , వెంకన్న,నరేష్ కుమార్, పొట్టన్న,వీరు,రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీ లకు 50 శాతం రిజర్వేషన్ బిల్లు

## అమలు చేయాలి



కేసముద్రం,ఫిబ్రవరి 5: దేశంలో సామాజిక న్యాయం,సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాల్లో సంపద వికేంద్రీకరణ జరగాలని,దేశ జనగణన లో కులగణన జరపాలని, ఈ పార్లమెంట్ సమావేశా ల్లో బీసీలకు 50 శాతం చట్టసభలో రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, రూ.2 లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయిం చాలని, సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందజేయాలని, బీసీ అట్రాసిటీ చట్టాలను రూపొందించి అమలు చేయాలని, అన్ని జిల్లాలలో బీసీ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి మహబూ బాబాద్ జిల్లా అధ్యక్షులు చొప్పరి శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కాసు సాయి చరణ్, మడత నారాయణ,సట్ల విజేందర్ పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తాం





**- ఎస్ఈ నరేష్**

**- మండల స్థాయిలో విద్యుత్ సమస్యలపై సమీక్ష**

**- సోలార్ విద్యుత్ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**- రెండు నుండి మూడు కోట్ల వరకు బ్యాంకు రుణాలు**

**- బీడు భూములలో ఏర్పాటు చేస్తే లాబాదాయకం**

**- పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు**

మరిపెడ,ఫిబ్రవరి 05,మేజర్ న్యూస్(సూర్య):వేసవికాలం దృష్ట్యా విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చూస్తామని, ప్రస్థాయిలో ఓవర్ లోడు లో వోల్టేజ్ సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే అధికారులకు తెలియజేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తొలుత డివిజన్ పరిధిలో నూతనంగా బదిలీపై వచ్చిన విద్యుత్ అధికారులు, జేఎల్ఎంలు,సిబ్బందిని పరిచయం చేసుకొని అనంతరం వినియోగదారుల ఫిర్యాదులు స్వీకరించారు. వేసవి కాలంలో గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాల హెచ్చుతగ్గులు లేకుండా చూస్తామన్నారు.అదేవిధంగా పట్టణాల్లో నిరంతర విద్యుత్తు నాణ్యమైన విద్యుత్తు పరిశ్రమలకు వినియోగదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించి మరమ్మతులను ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటును కొత్త లైన్ల పునరుద్ధరణను పరిశీలించాలని సూచించారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు.క్షేత్రస్థాయిలో జేఎల్ఎంలు,విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా సాగుకు యోగ్యం కాని భూముల్లో సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేసుకోవాలని,2 ఎకరాలు,4 ఎకరాలు చొప్పున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని 80% బ్యాంకు రుణం మంజూరు అవుతుందన్నారు.ఆసక్తి కలిగిన రైతులు విద్యుత్ శాఖ అధికారులు సంప్రదించి వివరాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు, ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్, మాలోతు భీకు నాయక్, అజ్మీర శీను,కుడితి నరసింహారెడ్డి,వీసారపు శ్రీపాల్ రెడ్డి,బొడ్డు వెంకన్న, మురళీకృష్ణ,విద్యుత్ డీఈ మధుసూదన్,ఏడిఈ అజయ్,ఏఈలు పావని, నవ్య, లైన్మెన్లు,సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# బస్టాండ్ సెంటర్లో ప్రజల ఇక్కట్లు





**డబ్బాల వెనుక కనుమరుగవుతున్న బస్టాండ్**

**ఐదు మండలాల కూడలిగా భావిస్తున్న ప్రయాణికులు**

**పెరిగిపోతున్న డబ్బాలతోఅవస్థలు**

**ఎదుర్కొంటున్న ప్రయాణికులు**

**అధికారులు వెంటనే స్పందించాలి**

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులుసాయన్న**

నెల్లికుదురు ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని బస్టాండ్ ని ఆనుకొని రోజురోజుకు పెరిగిపోతున్న డబ్బాలతో ప్రజలు విస్తూ పోతున్నారు.మంగళవారం సూర్య కథనం ప్రకారం మండల కేంద్రంలోని బస్టాండ్ సుమారు ఐదు మండలాలుదంతాలపల్లి, నరసింహుల గూడెం,తొర్రూరు, మహబూబాబాద్,కేసముద్రం లకు ప్రయాణం చేసే ప్రజలు కనీసం టాయిలెట్స్ లేక అసౌకర్యంగాబస్టాండ్ సెంటర్ మారిందని,మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జూనియర్ కాలేజ్ కాలేజ్ విద్యార్థులుచుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి మండల కేంద్రానికి చేరుకొనిబస్సుదిగి వేళ్ళే వారికి వేరేబస్సు వచ్చే క్రమంలో పాఠశాలలకు వెళ్లడానికి డబ్బాలు చుట్టుపక్కల ఉండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని భయభ్రాంతులకు లోనవుతున్నారు.బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు బస్సు వచ్చేది కనిపించకుండాచిరు వ్యాపారులు డబ్బాలు వేసుకొనిసంపాదన చూసుకుంటున్నారు కానీ ప్రయాణికుల ఇబ్బంది ఎవరుగుర్తించడం లేదనిప్రయాణికులువాపోతున్నారు.ప్రయాణం చేసే వారికి మరుగుదొడ్లు లేని కారణంగాపాఠశాల ప్రాంగణంలోని పరిసరాలను వాడుకుంటూ అనేకఇబ్బందులుఎదుర్కొంటున్నారు.ఇదిలా ఉండగా బస్సులు వచ్చే క్రమంలో పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులుకళాశాలకు వచ్చేవిద్యార్థులు వివిధ వాహనాలతో రావడంతో దారి లేకఅనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి సారించి త్వరగా పరిష్కరించేలా చూడాలని ప్రజలు కోరుకున్నారు.



బస్టాండ్ ఇరువైపులా ఉన్న డబ్బాలతోఒకేసారి అటువైపు ఇటువైపు బస్సులు రావడంతో మధ్యలో విద్యార్థులుఅనేకఇబ్బందులు ఎదుర్కొంటూన్నారు. విద్యార్థులకు ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందునపాఠశాల పూర్వపు గేటునుతెరిచి బస్టాండ్ పక్కనున్న గేటును మూసివేయాలనిఅన్నారు.ప్రయాణం చేస్తున్న ప్రజలు బస్టాండ్లో మూత్రశాలలు లేకఅవస్థలు ఎదుర్కొంటున్నారనిఅధికారులు వెంటనే స్పందించిప్రజల శ్రేయస్సును కోరి డబ్బాలను తొలగించాలనిఅన్నారు.

# హసన్పర్తిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



హసన్పర్తి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య). హసన్ పర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని, పార్టీ నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు, మహిళలకు, రైతన్నలకు, యువతకు, ఎమ్మెస్ ఎంఈ లకు లాభం చేకూర్చే విధంగా మరియు దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. వడ్డీ లేని రుణ పథకం, అర్బన్ చాలెంజ్ ఫండ్, ఉపాధి హామీ పథకం, గ్రామీణ సడక్ యోజన, ఆసరా పింఛన్లు, పట్టణ రూరల్ ఆవాస్ యోజన వీటికి వేల కోట్ల రూపాయలు నిధుల్లో కేటాయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకొని ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమార స్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ చేకిలం రాజేశ్వరరావు, ఎర్రగట్టు మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, సీనియర్ నాయకులు దాది మధుసూదన్, గంట సత్యం, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, పెద్దమ్మ నరేష్, శీలం బిక్షపతి, ఆర్మీ శ్రీనివాస్, మీసరకొండ సాంబయ్య, కందుకూరి శ్రీకాంత్, కుంభకర్ సాయి, నంద రవితేజ, సిహెచ్ మహేందర్, బాలగని రవీందర్ గౌడ్, రామిశెట్టి రమేష్, సానుగంటి రమేష్, మారం రాజేష్, వెలిగేటి రంజిత్ రెడ్డి, కోహెడ రాజు గణేష్, స్వామి, శ్రీకాంత్, రాజు యాదవ్, శివకృష్ణ, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్రిస్తాన్ల అభివృద్ధి కి నిధులు కేటాయించండి

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ను కలిసిన ఎంఎ జబ్బార్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి5 మేజర్ న్యూస్(సూర్య) ఖిలా వరంగల్ మండలం లోని కబ్రిస్తాన్ల అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ను ఖిలా వరంగల్ ఈద్గా అధ్యక్షుడు ఎంఎ జబ్బార్ కమిటీ సభ్యులతో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కోరారు. ఈ సందర్భంగా ఖిలా వరంగల్ మండలంలోని అన్ని ఈద్గాలు కబ్రిస్తాన్లకు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జబ్బార్ మాట్లాడుతూ కాబ్రస్థాన్ లకు నిధులు విడుదల చేస్తే వాటికీ హద్దులు నిర్మించి ప్రజలకు సౌకర్యాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రోజులలో ఖిలా వరంగల్ మండలానికి సంబంధించిన ముస్లింల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ సానుకూలంగా స్పందించడం తో ఆయనకు



కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్ పాషా, సాకరాసి కుంట ఖబరస్తాన్ అధ్యక్షుడు మీర్జా హసన్ బేక్, ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ ఉపాధ్యక్షుడు మగ్దూం, ఖిలా వరంగల్ ఈద్గా మజీద్ అధ్యక్షులు అర్షత్, యాకూబ్ సాదిక్ రిజ్వాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో లేని విధంగా బీసీలకు చట్టభద్రత కల్పించడం హర్షనీయం



## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## నడికుడ కాంగ్రెస్ మండల పార్టీ

నడి కూడ ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్: ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చట్టబద్రత కల్పించడం హర్షనీయమని నడి కూడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూలికి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నూతన శంఖం ప్రారంభించిందని స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు కేటాయించడం హర్షనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లునువ్యతిరేకిస్తూరాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

## .మండల అధ్యక్షుడు కారంప్రశాంత్



నెల్లికుదురు ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్(సూర్య) ఎస్సీ వర్గీకరణ కాకుండా,రిజర్వేషన్లను పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడుకారం ప్రశాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాల మహానాడుజిల్లా అధ్యక్షులుచీటిమల్ల మహేష్, మండల అధ్యక్షులు ప్రశాంత్ ఆధ్వర్యంలో శాసనసభ,శాసనమండలి ఉభయ సభలలోఆమోదించిన ఎస్సీ వర్గీకరణ బిల్లునువ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లునురద్దుచేసి,దళితుల ఐక్యతకోసం 20 శాతం రిజర్వేషన్లను పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శియాకయ్య,మండల ప్రధాన కార్యదర్శి మద్దెలరమేష్,మండల మీడియా ఇంచార్జ్ మండలి శ్రీకాంత్,అద్దంకి యువసేనమండల అధ్యక్షులు బాణాల సంజీవ,నెల్లికుదురుగ్రామఅధ్యక్షులు బూర్గులరజనీ కుమార్,శ్రీరామగిరి గ్రామ అధ్యక్షులు పగిడిపల్లి రాములు,రావిరాల గ్రామ అధ్యక్షులుఆరెఐలయ్య,బేతమల్ల వెంకటయ్య,బింగి వెంకన్న,ఎడ్ల వెంకటయ్య,కాటమల్ల వెంకన్న,కారం రవి,కృష్ణ,గార వెంకన్న,బొడ్డు విజయ్,బానాల వీరన్న,అశోద శశిధర్,ప్రవీణ్,బచ్చు యాకయ్య,సందీప్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



హసన్పర్తి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య). గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పలివేల్పుల రోడ్డులోని లార్డ్స్ వృద్ధ ఆశ్రమంలో బుధవారం చల్లా వెంకటేశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అన్న దానం చేశారు. ఈ అనంతరం ఆయన మాట్లాడుతూ..దానం లో కెల్లా గొప్పది అన్న దానం అని ప్రతి సంవత్సరం ఆశ్రమాల్లో జన్మ దిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని సమాజంలో సామాజిక సేవ చేయడంలోనే నిజమైన తృప్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పులెంట్ల శ్రీధర్, చిర్ర రాజేష్, పెద్ది ఇంద్ర సేనారెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, ఇంద్రన్న, తెలుకుంట్ల సతీష్, నిర్వాహకులు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



పరకాల రూరల్ ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్: పరకాల మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన పసుల మొగిలి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. గత రెండు మూడు సంవత్సరాలుగా పంట దిగుబడి రాక అప్పుల కుప్పలుగా పెరగడంతో కుటుంబంలో చిన్న చిన్న గొడవలు కావడంతో మనస్థాపం చెందిన పసుల మొగిలి తన వ్యవసాయ భూమి వద్దకు శనివారం వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. బుధవారం దుర్వాసన రావడంతో చుట్టుపక్కల ఉన్న రైతులు గమనించి పోలీసువారికి మరియు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేయడంతో పోలీస్ వారు పంచినామా నిర్వహించి కేసు దర్యాప్తు చేపట్టడం జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం. ఎకరా భూమిలో వేసిన పంట దిగుబడి రాక పండించిన పంటకు మద్దతు ధర లేక అప్పులు విపరీతంగా పెరగడంతో అప్పుల వలన కుటుంబంలో గొడవలు కావడంతో మనస్థాపన చెందిన మొగిలి తన సొంత వ్యవసాయ భూమిలోనే పురుగుల మందు తాగి శనివారం ఆత్మహత్య చేసుకుని దుర్వాసన రావడంతో బుధవారం శవం దొరకడం జరిగిందని తెలిపారు. అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న అన్నదాత కుటుంబానికి ప్రభుత్వం చేయూతను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు చేసి బోనస్ వేయని రాష్ట్ర ప్రభుత్వం

**నెలలు గడిచిన బోనస్ రాక**

**వేచి చూస్తున్నా అన్నదాతలు**

**తక్షణమే బోనస్ విడుదల చేయాలి**

**తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**

**వరికెల కిషన్ రావు.**



నడి కూడ ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల పాలిట శాపంగా మారిందని వర్షాకాలం సీజన్ ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడిచిన ఇప్పటివరకు బోనస్ ఇవ్వకపోవడంతో బోనస్ కోసం రైతులు వేచి చూస్తున్నారని తక్షణమే రైతన్నలకు ధాన్యం కొనుగోలు బోనస్ విడుదల చేయాలి అని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెప్పి రైతులకు న్యాయం చేస్తామని హామీలు ఇవ్వడం తప్ప దాన్యం కొనుగోలు చేసి నెలలు గడిచిన ఇప్పటివరకు బోనస్ ఇవ్వకపోవడం బాధాకరమని బోనస్ కోసం రైతులు వేచి చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ అని చెప్పి 31 వేల మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని కేవలం 21 కోట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకుంది అని మిగతా రైతులకు రైతు రుణమాఫీ కాలేదు అని తక్షణమే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులందరికీ వారు చెప్పిన విధంగా తక్షణమే రైతు భరోసా డబ్బులు అకౌంట్ లో జమ చేయాలని అన్నారు.

## జెసి ని కలిసి గోదాం బై ఫర్గేషన్ కోసం

**వినతి పత్రం అందజేత**

**ఉత్తమ అవార్డు తీసుకున్న డిఎస్ఓ ను సన్మానించిన**

**రేషన్ డీలర్లు**



మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య)భూపాలపల్లి జిల్లా జైంట్ కలెక్టర్ ను కలిసి గోదాం బై ఫర్గేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షులు భత్తు ల రమేష్ బాబు కార్యవర్గానికి సంబంధించిన రేషన్ డీలర్లు వినతి పత్రంఅందజేశారు ఈ సందర్భంగా నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ ఘన్పూర్ ,గోరి కొత్తపల్లి, భూపాలపల్లి ఏడు మండలాలకు రేషన్ షాప్ డీలర్లకు చిట్యాల ఎం ఎల్ ఎ స్ పాయింట్ నుండి బియ్యం సరఫరా చేయాలి గోదాం ఇరుకుగా ఉండి చిన్నదైనందువలన బియ్యం నిల్వ చేసుకోలేక పోవడం వల్ల సకాలంలో రేషన్ షాప్ డీలర్లకు బియ్యం అందక బియ్యం లేటుగా రావడం వల్ల చాలా ఇబ్బందుల పాలవుతున్నామని,జైంట్ కలెక్టర్ ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా కేంద్రంలో ఇంకా ఎక్కడైనా సరే ఇంకొక ఏం.ఎల్.ఏస్ పాయింట్ను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్కు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డుకు ఎంపికైన డిఎస్ఓ ను కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, సుధమల్ల బాలకిషన్,సహాయ కార్యదర్శి రేకల రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొచ్చు లక్ష్మి, పాల్గొన్నారు.

# దివ్యాంగుని అండగా సహస్ర ఫౌండేషన్





**-మంచానికే పరిమితమైన**

**వికలాంగునికి వీల్ చైర్ వితరణ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5,మేజర్ న్యూస్ (సూర్య )మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని బాబునాయక్ తండాకు చెందిన నరేష్ పుట్టుకతోనే దివ్యాంగుడు.. పుట్టుకలోనే పోలియో రావడంతో కాళ్ళు, చేతులు లేకుండా కదలలేని స్థితిలో మంచానికే పరిమితమైనాడు. తల్లిదండ్రులు మరణించడంతో నరేష్ పెద్దమ్మ అన్నీ తానై ఆ.. దివ్యాంగున్ని పోషిస్తుంది. ఆదుకునే వారికోసం అనేకమందికి మొరపెట్టుకుంది. ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల పెన్షన్ తప్ప మరో సహాయం మాత్రం అందలేదు. కనీసం బయటకు, లోపలకు తీసుకువెళ్ళడానికి వీల్ చైర్ అయినా ఇప్పించండంటూ ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరిగినా పలితం దక్కలేదు. కొందరు మిత్రుల ద్వారా బాబునాయక్ తండాకు చెందిన నరేష్ దీనపరిస్థితిని తెలుసుకున్న వరంగల్ లోని సహస్ర ఫౌండేషన్ బాధ్యులు స్పందించారు. విషయం తెలిసి 24గంటలు కూడా తిరగకుండానే వరంగల్ నుంచి వారు నేరుగా బుధవారం మహబూబాబాద్ లోని బాబునాయక్ తండాలో ఉన్న నరేష్ వద్దకు వీల్ చైర్ తో సహా చేరుకున్నారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను నరేష్ కు అందజేసారు. ఎంతోమంది తెలిసిన నాయకులకు, పెద్దవాళ్ళకు, గవర్నమెంట్ సార్ లకు చెప్పాం అంతా చూద్దాం అన్నారే కానీ సహాయం చేసింది లేదంటూ నరేష్, ఆయన పెద్దమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. ఏ..తల్లి బిడ్డలో మా..బాద, అవసరం తెలుసుకొని వంద కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి వీల్ చైర్ ఇచ్చారు. మీరు నిండునూరేళ్ళు చల్లంగ బ్రతకాలి బిడ్డ అంటూ సహస్ర ఫౌండేషన్ బాధ్యులను దీవించారు. ఈ.. సందర్భంగా మాట్లాడిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలోనూ సహస్ర ఫౌండేషన్ వరంగల్ జిల్లాలో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిందని, పుట్టు దివ్యాంగునికి వీల్ చైర్ విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆశీస్సులు అందజేసారు. ఈ.. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సహస్ర ఫౌండేషన్ బాధ్యులు అజ్మీర్, ప్రవీణ్, భరత్, రాజు, వినయ్, శివ, విష్ణు వర్ధన్, మణిదీప్, బాబునాయక్ తండావాసులు పాల్గొన్నారు.

# రైతులకు ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ






**ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి5 మేజర్ న్యూస్(సూర్య)ఆత్మ వరంగల్ సౌజన్యంతో, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు నందు నూనె గింజలు , మొక్కజొన్న, ఆయిల్ పామ్ సాగుపై కొనసాగుతున్న వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం లో భాగంగా డాక్టర్ .ఎన్. రాజన్న ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ నూనె గింజ ల పంటల ఉత్పత్తి ప్రాధాన్యతను,వాటి ఆవశ్యకతను రైతులకు తెలియజేశారు .2023 -24 సంవత్సరానికి గాను మన దేశం 5.44 మిలియన్ టన్నుల నూనెను ఎగుమతి చేసిందని రైతులకు తెలియజేశారు. డాక్టర్. సి. హెచ్ .సౌమ్య, వ్యవసాయ శాస్త్రవేత్త ఆయిల్ ఫామ్ సాగు వివరాలను రైతులకు తెలుపుతూ వీటిలో మొదటి సంవత్సరం అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయాన్ని పొందాలని రైతులను సూచించారు. డాక్టర్. ఆర్ .అరుణ జ్యోతి, గృహ విజ్ఞానశాస్త్రవేత్త వివిధ వంట నూనెల గుణగణాలను చెప్పి వాటి ఆరోగ్య వివరాలను రైతులు మరియు మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రామీణ యువత, రైతులు మహిళలు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఏఎంసీ వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు**

**గుగులోత్ భట్టునాయక్**

దంతాలపల్లి, ఫిబ్రవరి 5 (సూర్య న్యూస్): మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో 5 గురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చినటువంటి చెక్కులను ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్ స్థానిక నాయకులతో కలసి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని,పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సంపెట సురేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న,నాయకులు ఏరుకొండ యాకన్న,కారుపోతుల అనిల్,గంధసిరి లక్ష్మయ్య, ఏరుకొండ ఉప్పులయ్య,అనిల్, దైద ఉప్పలయ్య,చామకూరి పుల్లయ్య,కొంపల్లి యాకయ్య,మద్దిరాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు బి ఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 05(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు వెంకట సాయి గార్డెన్ లో నేడు బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ హాజరుకానున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు

## ఎస్సీ వర్గీకరణ బిల్లునువ్యతిరేకిస్తూరాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### మండల అధ్యక్షుడు కారంప్రశాంత్



నెల్లికుదురు ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్(సూర్య) ఎస్సీ వర్గీకరణ కాకుండా,రిజర్వేషన్లను పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడుకారం ప్రశాంత్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాల మహానాడుజిల్లా అధ్యక్షులుచీటిమల్ల మహేష్, మండల అధ్యక్షులు ప్రశాంత్ ఆధ్వర్యంలో శాసనసభ,శాసనమండలి ఉభయ సభలలోఆమోదించిన ఎస్సీ వర్గీకరణ బిల్లునువ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లునురద్దుచేసి,దళితుల ఐక్యతకోసం 20 శాతం రిజర్వేషన్లను పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శియాకయ్య,మండల ప్రధాన కార్యదర్శి మద్దెలరమేష్,మండల మీడియా ఇంచార్జ్ మండలి శ్రీకాంత్,అద్దంకి యువసేనమండల అధ్యక్షులు బాణాల సంజీవ,నెల్లికుదురుగ్రామఅధ్యక్షులు బూర్గులరజనీ కుమార్, శ్రీరామగిరి గ్రామ అధ్యక్షులు పగిడిపల్లి రాములు,రావిరాల గ్రామ అధ్యక్షులుఆరెఐలయ్య,బేతమల్ల వెంకటయ్య,బింగి వెంకన్న,ఎడ్ల వెంకటయ్య, కాటమల్ల వెంకన్న,కారం రవి,కృష్ణ,గార వెంకన్న,బొడ్డు విజయ్,బానాల వీరన్న,అశోద శశిధర్,ప్రవీణ్,బచ్చు యాకయ్య,సందీప్,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీ లకు 50 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి



కేసముద్రం,ఫిబ్రవరి 5: దేశంలో సామాజిక న్యాయం,సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాల్లో సంపద వికేంద్రీకరణ జరగాలని,దేశ జనగణనలో కులగణన జరపాలని, ఈ పార్లమెంట్ సమావేశా ల్లో బీసీలకు 50 శాతం చట్టసభలో రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, రూ.2 లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయిం చాలని, సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందజేయాలని, బీసీ అట్రాసిటీ చట్టాలను రూపొందించి అమలు చేయాలని, అన్ని జిల్లాలలో బీసీ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చొప్పరి శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కాసు సాయి చరణ్, మడత నారాయణ,సట్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల మాట బేఖాతర్ చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్‌లు

### అధికారుల మాట బేఖాతర్ చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ లు

### - ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియదు..?

### - టెక్నీకల్ ఆస్టెంట ల పై చర్యలు తీసుకొని అధికారులు

### - కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామంటున్న ప్రజలు




దంతాలపల్లి ఫిబ్రవరి05 (సూర్య న్యూస్)మండలం లోని ఎంపిడిఓ కార్యాలయం లో ఉపాధి హామీ టెక్నికల్ అస్టెంట్లు బుధవారం కూడా సమయపాలన పాటించని వైనం,ఆగ్రహానికి గురై న స్థానికులు రోజు ఇదే పరిస్థి అని సమయానికి ఎప్పుడు రారని ప్రజలు వాపోయారు,మండల అధికారులు పలుమార్లు చెప్పినా వారి మాట బెకాథర్ చేస్తూ సమయపాలనపాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు,అని అన్నారు సూర్య పత్రికలో వచ్చిన కథనం తో సమయపాలన పాటించాలని ఎంపిడిఓ వివేక్ రామ్ చెప్పినప్పటికీ కూడా సమయానికి రాకుండా ఉండడం తో పనికోసం వచ్చిన ప్రజలు పత్రిక ప్రతినిధులకు ఫోన్ చెయ్యడం తో వచ్చి వారి తో మాట్లాడి వారి ఆవేదన తెలుసుకొని ఎంపీఓ కు తెలియపరిచడం జరిగింది,వారిపై తగుచేర్యాలు తీసుకోకుంటే కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని వారు అన్నారు ,జిల్లా అధికారులకుఫోన్ ద్వారా తెలియజేసిన నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరుస్తున్నారని,ప్రజలు వారి పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# వైభవంగా ప్రారంభమైన పెద్దమ్మ తల్లి జాతర





భీమదేవరపల్లి, ఫిబ్రవరి 05(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో పెద్దమ్మ తల్లి జాతర వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా పెద్దమ్మ తల్లి ఆలయంలో ఉదయం వేద పండితులు గోపూజ, పంచగవ్యప్రాసన, రక్షాబంధనం, అఖండ దీపారాధన, హెూమాలు నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామస్తులు బిందెలతో నీటిని తీసుకువచ్చి అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు చేశారు. సాయంత్రం ఆలయంలో అర్చకులు ధ్వజారోహణ, బేరి పూజ నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన మహెూత్సవాన్ని చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తుల సౌకర్యార్థం ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మతల్లి జాతరలో నేడు సామూహిక హెూమం, కుంకుమార్చన, రేపు పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించనున్నట్లు ప్రధాన పూజారి నాగిళ్ల కృష్ణమూర్తి శర్మ తెలిపారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

### సామాన్య ప్రజలకు అనుకూలమైన బడ్జెట్

### మోడీ బడ్జెట్ ఓర్వలేకే బురుద జల్లే ప్రయత్నం

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి5 మేజర్ న్యూస్ (సూర్య)బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు.బుధవారంభారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఆర్టిఓ ఆఫీస్ జంక్షన్లో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుసుమ సతీష్ హాజరై మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అనుకూలమైన మోడీ బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు.స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత అత్యుత్తమైన బడ్జెట్ అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ,ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఓర్వలేకే దర్నాలు, నిరసనలు తెలుపడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ బీజేపీ నాయకులు జలగం రంజిత్,వీరస్వామి దయాకర్,సుధాకర్,రమేష్ గౌడ్,సాంబయ్య అభినయ్ రాందాస్ నరసయ్య నాగరాజు కిరణ్ మోరి రాజేష్ కిట్టు శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



హసన్పర్తి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ (సూర్య). తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి అని సెక్రెటరీ ముట్టడిని విజయవంతం చేయాలని ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా ఈరోజు హసన్ పర్తి మండలానికి సంబంధించినటువంటి సర్పంచులను ముందస్తుగా బుధవారం అక్రమ అరెస్టులు చేశారు.

వీరిలో సీతంపేట గ్రామ మాజీ సర్పంచ్ జనగాం శరత్ కుమార్, జయగిరి గ్రామ మాజీ సర్పంచ్ బొల్లవేణి రాణీ రాజు అరెస్ట్ చేయడం జరిగింది. వీరికి హసన్ పర్తి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నద్దునూరి నాగరాజు, చేతల్ల వేణుగోపాల్ లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ ఇప్పటికైనా పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని కోరారు.

## కె టి ఆర్ ను కలిసిన ఎం ఎల్ సి సత్యవతి రాథోడ్.



కురవి పిబ్రవరి 5,మేజర్ న్యూస్ (సూర్య ):శాసనమండలిలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు అవకాశం కల్పించిన సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ మాజీయంపి, బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమం లో జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు బోడశ్రీను, మన్యు పాట్నీ తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి ఎం జె పి లో ఉచిత వైద్య శిబిరం



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలేపాఠశాలలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి పిల్లలకి వైద్య పరీక్షలు చేసి మందులుఅందించారు.ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించామన్నారు . అదే విధంగా క్షయ వ్యాధి నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల పిల్లలకి హెల్త్ ఎడ్యుకేషన్ గురించి అవగాహన కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, పాఠశాల ప్రిన్సిపల్ శారద, హెల్త్ సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎం శ్రీలత, పాఠశాల స్టాఫ్ నర్స్ అస్త్ర ,ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# జెసి ని కలిసి గోదాం బై ఫర్గేషన్ కోసం వినతి పత్రం

### ఉత్తమ అవార్డు తీసుకున్న డిఎస్ఓ ను సన్మానించిన రేషన్ డీలర్లు

మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) భూపాలపల్లి జిల్లా జైంట్ కలెక్టర్ ను కలిసి గోదాం బై ఫర్గేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షులు భత్తు ల రమేష్ బాబు కార్యవర్గానికి సంబంధించిన రేషన్ డీలర్లు వినతి పత్రంఅందజేశారు ఈ సందర్భంగా నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ ఘన్పూర్ ,గోరి కొత్తపల్లి, భూపాలపల్లి ఏడు మండలాలకు రేషన్ షాప్ డీలర్లకు చిట్యాల ఎం ఎల్ ఎ స్ పాయింట్ నుండి బియ్యం సరఫరా చేయాలి గోదాం ఇరుకుగా ఉండి చిన్నదైనందువలన బియ్యం నిల్వ చేసుకోలేక పోవడం వల్ల సకాలంలో రేషన్ షాప్ డీలర్లకు బియ్యం అందక బియ్యం లేటుగా రావడం వల్ల చాలా ఇబ్బందుల పాలవుతున్నామని,జైంట్ కలెక్టర్ ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా కేంద్రంలో ఇంకా ఎక్కడైనా సరే ఇంకొక ఏం.ఎల్.ఏస్ పాయింట్ను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్కు దరఖాస్తు అందజేశారు. ఈ



సందర్భంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డుకు ఎంపికైన డిఎస్ఓ ను కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, సుధమల్ల బాలకిషన్,సహాయ కార్యదర్శి రేకల రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొచ్చు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం



### బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన శకం ప్రారభించింది"

### చరిత్రలో లేని విధంగా బీసీ లకు చట్ట బద్దత కల్పించాం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్దత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం పట్ల బుధవారం హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వాహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 4 వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి,మల్లు రవి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారని తెలిపారు. అభివృద్ధిని,సంక్షేమాన్ని ఆమోదించగా పోయిన ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని కూడా స్వాగతించక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసి ఫలితాలను కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే వాడుకున్నారని మండిపడ్డారు. లిమ్కా బుక్ రికార్డ్ కోసం నివేదికలు పంపిన గత పాలకులు ప్రజల్లో ఎందుకు పెట్టలేదని,చట్ట బద్ధత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. బీసీ ల సంఖ్య తగ్గిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.గతంలో కంటే ఓసీల సంఖ్య పెద్దగా మార్పు లేదన్నారు.బి ఆర్ ఎఎస్ హయాంలో 20 శాతం చూపించిన ఓసీ ల లెక్కలు 15 శాతం ఉంది అని ముఖ్యమంత్రి చెప్పారు.కొంతమంది బీసీ నేతలు వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని సమావేశాలకు హాజరు కాలేకపోయారు కానీ బీసీ ల లెక్కల పట్ల వారికి ఎటువంటి వ్యతిరేకత లేదని చెప్పారు.ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల రాజకీయ ఉనికి దెబ్బ తింటుందని కొందరు మూరుశిలు తమ అభద్రత భావాన్ని చెప్పలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉందని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని,గతంలో చాలా సంస్కరణలు తీసుక వచ్చిందని తెలిపారు. మహాత్మాగాంధీ ఉపాధిహామి పథకాన్ని అమలు చేసిందని,పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు సమాచార హక్కు చట్టం తెచ్చిందని,రేషన్ కార్డులను అందించనుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినా కులాలకు అతీతంగా,రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ సైనికులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.దేశంలో ఈ రోజు తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని చెప్పారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు , ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,ఆర్టీఏ నెంబర్ పల్లకొండ సతీష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడియం ని కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు



హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టభద్దత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏ. బీ. సి కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని ఎమ్మార్పిఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత 30ఏళ్లుగా దండోరా ఉద్యమానికి సహాయ సహకారాలు సహకారాలు అందిస్తూ నేడు వర్గీకరణ అంశం కార్యరూపం దాల్చేందుకు అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు ముందుకు రాకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణకు చట్టభద్దత కల్పించడానికి, ఏ.బీ.సి కేటగిరీలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి కార్యాచరణ ప్రకటించడం చాలా సంతోషకరమైన విషమయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కి మాదిగ, మాదిగ ఉప కులాలు రుణ పడి ఉండాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పల్లె దవాఖాన డాక్టర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య :తెలంగాణ పల్లె దవాఖాన డాక్టర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని హనుమకొండ జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్ కుమార్, సెక్రటరీ నవీన్ కుమార్, రాష్ట్ర మహిళా రిప్రజెంటేటివ్ డా. విజయ, డా. జోష్ణ డా. నిఖిల్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బైండోవర్ కేసులో నిందితులను రిమాండ్ కు పంపిస్తున్న ఎక్స్చేంజ్ ఎస్ఐ రవళిరెడ్డి



నెల్లికుదురు ఫిబ్రవరి5మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలలో ఒకటైన గుడుంబాకేసులో గతంలోతహసిల్దార్ రాజు బైండోవర్ చేసిననిందితులుతిరిగి పట్టుబడడంతో బుధవారంమండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులుమదనతుర్తి గ్రామం నుండి ఇద్దరు నిందితులనుతొర్రూరు నుండిఒకరిని మొత్తంగా ఐదుగురిని రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎక్స్చేంజ్ ఎస్సై రవళి రెడ్డి తెలిపారు.వారి వెంటఎస్సై శంకర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహా శివరాత్రి ఏర్పాటుకై సమీక్ష సమావేశం.



కురవి పిబ్రవరి 5,మేజర్ న్యూస్ (సూర్య ):భద్ర కాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి దేవస్థానం లో ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం ను ఘనంగా నిర్వహిస్తారు. సుమారు నెలరోజులు పాటు జాతర జరగనుంది.త్వరలో జరగనున్న జాతరను పురస్కరించుకొని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ను బుధవారం ఆర్డీవో కార్యాలయం లో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్ రెడ్డి, ధర్మకర్తలు శ్రీనివాస్ , జనార్దన్ రెడ్డి , చిన్నం గణేష్ , సోమల , సత్యనారాయణ , శక్రు నాయక్ బిక్షపతి సంజీవ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ





హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: సిద్దాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య సందర్శించారు.అనంతరం నాగారం లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. సంబ%శీ%దిత కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరగా నిర్మాణం పూర్తి జరిగేలా చూడాలన్నారు. తదుపరి హసన్ పర్తి లో నిర్మాణంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను, అంగన్వాడీ సెంటర్ లో స్థానికంగా నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ను విజిట్ చేయడం జరిగింది. అనంతరం ఈహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ను సందర్శించి రోగులకు ఎలాంటి సేవలు అందుతున్నాయో తెలుసుకున్నారు. ల్యాబ్, ఫార్మసీ, ఫిజియో థెరపి, డెంటల్ లను పరిశీలించడం జరిగింది. డాక్టర్లు, సిబ్బంది సమన్వయంతో పని చేసి ఉద్యోగులకు, పెన్షనర్ లకు, జర్నలిస్టు లకు మందులు అందించి ఎలాంటి లోటు పాటు లేకుండా వైద్య సహాయం అందించాలన్నారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత,భార్గవ్,విజయ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ రమేశ్, హెల్త్ సూపర్ వైసర్ శేతల్, డాక్టర్ సన్నీ, డాక్టర్ సుస్మిత, ఫిజియో థెరపిస్ట్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లికి వైద్యం చేయించలేక కలుపు మందు తాగి కుమారుని ఆత్మహత్య.

## మృతుని భార్య పిర్యాదు కేసునమోదు.

### కురవి ఎస్సై గండ్రాతి సతీష్.

కురవి పిబ్రవరి 5,మేజర్ న్యూస్ (సూర్య ):అనారోగ్యం బారిన పడిన తల్లికి వైద్యం చేయించలేక కలుపు మందు తాగి కుమారుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన బుధవారం కురవి మండలం తులిస్యా తండాలో జరిగింది. కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాలప్రకారం మండలంలోని తులిస్యతండాకుచెందిన బానోత్ బాలకిషన్ (38)తల్లికి రెండు కిడ్నీ లు పాడైపోయి డయలసిస్ చేపిస్తు ఆర్థికంగా అప్పులు అవుతుండటం తో మనోవేదనతో బుధవారం ఉదయం 9 గంటలకు కలుపు మందు తాగి వాంతులు చేసుకుంటుండగా ఇంట్లో వారికీ తెలిసి మహబూబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితివిషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఎం జి ఎం వరంగల్ కుతరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 5.30 గంటలకు మరణించాడు. అతని భార్య బానోత్ జానూ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.


## క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది



### కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాస్

వర్దన్నపేట,05ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య):క్రమశిక్షణతో కూడిన విద్య అంటే,విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణను కూడా అందించడమని,విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం వల్ల, వారిలో విలువలు,భాధ్యత,దేశం పట్ల భక్తి వంటివి పెరుగుతాయని కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాస్ అన్నారు.ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుకున్న పిట్టల గణేష్ ఉన్నత చదువులు చదువుకొని భద్రాద్రి కొత్తగూడెం జోన్ పరిదిలో ఆర్ అండ్ బి విభాగంలో టెక్నికల్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందడం హర్షించదగ్గ విషయమని అభివర్ణించారు.ఈ సందర్భంగా గణేష్ ను ఉపాధ్యాయ బృందంతోపాటు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



గీసుగొండ ఫిబ్రవరి5 మేజర్ న్యూస్ (సూర్య)16వ డివిజన్ కీర్తి నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి,పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు హాజరై బీజేపీ నాయకులతో కలిసి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు,ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు.

## అమరవీరుల స్మారక స్మృతి కేంద్రంగా తీర్చిదిద్దాలి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 05(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి, అమరవీరుల స్తూపం ప్రాంతాన్ని అమరుల స్మారక స్మృతి కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలో నాయకులు సమావేశమై మీడియాతో మాట్లాడారు. ఇంద్రవెల్లి, కోరెగాంలో స్తూపం మాదిరి ముల్కనూర్ అమరవీరుల స్థూపాన్ని తీర్చిదిద్దాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల్లో అంబేద్కర్ విగ్రహం, అమరుల స్తూపం ముట్టుకుంటే అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, చెప్యాల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, పచ్చునూరి కరుణాకర్ తదితరులు ఉన్నారు.

